08-08-2024 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి, టీచర్ మరియు సద్గురువు, ఈ మూడు పదాలను గుర్తు చేసుకున్నట్లయితే అనేక విశేషతలు వస్తాయి"

ప్రశ్న:- ఏ పిల్లల యొక్క ప్రతి అడుగులో పదమాల రెట్ల సంపాదన జమ అవుతూ ఉంటుంది?

జవాబు:- ఎవరైతే తమ ప్రతి అడుగునూ సేవలో ముందుకు వేస్తూ ఉంటారో, వారే పదమాల రెట్ల సంపాదనను జమ చేసుకుంటారు. ఒకవేళ బాబా సేవలో అడుగులు వేయకపోతే పదమాలను ఎలా పొందుతారు. సేవయే అడుగులలో పదమాలను ఇస్తుంది, దీని ద్వారానే పదమాపదమపతులుగా అవుతారు.

ప్రశ్న:- ఏ రహస్యాన్ని తెలుసుకున్న కారణముగా పిల్లలైన మీరు సర్వులకు కళ్యాణకారులుగా అవుతారు?

జవాబు:- బాబా పిల్లలైన మనకు ఈ రహస్యాన్ని అర్థం చేయించారు - అందరిదీ ఇదొక్కటే దుకాణము, అందరూ ఇక్కడకు రావాల్సిందే. ఇది చాలా గుహ్యమైన రహస్యము. ఈ రహస్యాన్ని తెలుసుకున్న పిల్లలే సర్వులకు కళ్యాణకారులుగా అవుతారు.

ఓం శాంతి. ఆత్మిక తండ్రికి చెందిన ఆత్మిక పిల్లలు ప్రతి ఒక్కరికీ ఇదైతే తెలుసు - బాబా మనకు తండ్రి కూడా, టీచర్ కూడా మరియు సద్గురువు కూడా. పిల్లలకు ఇది తెలుసు, తెలిసినప్పటికీ కూడా ఘడియ-ఘడియ మర్చిపోతారు. ఇక్కడ ఎవరైతే కూర్చున్నారో, వారికి తెలిసే ఉంటుంది కదా అయినా కానీ మర్చిపోతారు. ప్రపంచములోని వారికైతే ఏ మాత్రమూ తెలియదు. తండ్రి అంటారు - కేవలం ఈ మూడు పదాలు గుర్తున్నా సరే ఎంతో సేవ చేయగలరు. ప్రదర్శనీ లేక మ్యూజియంలోకి మీ వద్దకు ఎంతోమంది వస్తారు, ఇంటికి కూడా మిత్ర-సంబంధీకులు మొదలైనవారు ఎంతోమంది వస్తారు. ఎవరు వచ్చినా కూడా వారికి అర్థం చేయించాలి, ఎవరినైతే భగవంతుడు అని అంటారో, వారు తండ్రి కూడా, టీచర్ కూడా మరియు సద్గురువు కూడా అని. ఇది గుర్తున్నా మంచిదే, ఇంకెవ్వరి స్మృతి రాకూడదు. ఇంకెవ్వరినీ అయితే ఈ విధంగా పిలువలేరు. పిల్లలైన మీకు తెలుసు - మా బాబా తండ్రి కూడా, టీచర్ కూడా మరియు సద్గురువు కూడా. ఇది ఎంత సహజము. కానీ కొందరిది ఎటువంటి రాతిబుద్ధి అంటే ఈ మూడు పదాలను కూడా బుద్ధిలో ధారణ చేసుకోలేరు, మర్చిపోతారు. బాబా మనల్ని మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తారు ఎందుకంటే వారు అనంతమైన తండ్రి కదా. అనంతమైన తండ్రి కావున తప్పకుండా అనంతమైన వారసత్వాన్నే ఇస్తారు. అనంతమైన వారసత్వము దేవతల వద్ద ఉంటుంది, ఈ మాత్రం గుర్తున్నా సరే ఇంట్లో కూడా ఎంతో సేవ చేయగలుగుతారు. కానీ ఇది కూడా మర్చిపోయిన కారణంగా ఎవ్వరికీ ఈ విషయాన్ని చెప్పలేకపోతారు. ఘడియ-ఘడియ మర్చిపోతారు ఎందుకంటే మొత్తం కల్పమంతా మర్చిపోయి ఉన్నారు. ఇప్పుడు తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు. వాస్తవానికి ఈ జ్ఞానం చాలా సహజమైనది, ఇకపోతే స్మృతి యాత్ర ద్వారా సంపూర్ణముగా అవ్వడము, ఇందులోనే శ్రమ ఉంది. బాబా మనకు తండ్రి కూడా, శిక్షణను కూడా ఇస్తారు, వారసత్వాన్ని కూడా ఇస్తారు, పవిత్రముగా కూడా తయారుచేస్తారు ఎందుకంటే తండ్రి పతిత-పావనుడు, అందరికీ - నన్ను స్మృతి చేయమని చెప్పండి అని మాత్రమే అంటారు. బాబా సేవలో కొద్దిగా కూడా అడుగులు ముందుకు వేయకపోతే వారు పదమమాలను ఎలా పొందుతారు! పదమపతులుగానైతే సేవ ద్వారానే అవ్వగలరు. సేవయే ప్రతి అడుగులోనూ పదమాలను తీసుకొస్తుంది. సేవ కొరకు పిల్లలు ఎక్కడెక్కడి నుండి పరుగులు తీస్తూ ఉంటారు. ఎన్ని అడుగులు ముందుకు వేస్తారు. పదమాలైతే వారికే లభిస్తాయి కదా. మొదట శూద్రులను బ్రాహ్మణులుగా తయారుచేయాల్సి ఉంటుందని కూడా బుద్ధి చెప్తుంది. బ్రాహ్మణులనే తయారుచేయకపోతే మరి ఏమవుతారు! సేవ అయితే జరగాలి కదా. పిల్లలకు ఆకర్షణ కలగాలనే సేవా సమాచారాన్ని కూడా వినిపించడం జరుగుతుంది. సేవ ద్వారానే పదమాలు లభించాయి. కేవలం ఈ ఒక్క విషయాన్నే వినిపించండి, దీని గురించి ప్రపంచంలో ఎవ్వరికీ తెలియదు. ఈ తండ్రి అనంతమైన తండ్రి. కానీ ఈ తండ్రి గురించి ఎవ్వరికీ తెలియదు. కేవలం నామమాత్రంగా గాడ్ ఫాదర్ అని అంటూ ఉంటారు. వారు టీచర్ అన్న విషయమైతే ఎవ్వరి బుద్ధిలోనూ ఉండదు. విద్యార్థి బుద్ధిలో టీచర్ సదా గుర్తుంటారు, ఎవరైతే పూర్తి రీతిలో చదువుకోరో వారిని చదువుకోనివారు అని అంటారు. బాబా అంటారు - ఫర్వాలేదు, మీరు ఏమీ చదువుకోకపోయినా కానీ మనమంతా సోదరులము, మన తండ్రి అనంతమైనవారు అన్నదైతే అర్థం చేసుకోగలరు కదా. తండ్రి ఏక ధర్మ స్థాపనను చేయడానికి వస్తారు, అది బ్రహ్మా ద్వారా చేస్తారు. కానీ మనుష్యులు ఏమీ అర్థం చేసుకోరు. ఈశ్వరుడు ఒకవేళ ఎప్పుడూ వచ్చి ఉండకపోతే మరి వారిని - ఓ ముక్తిదాతా రండి, ఓ పతిత-పావనా రండి అని ఎందుకు పిలుస్తారు? పతిత-పావనుడిని స్మృతి చేసినప్పుడు మరి శాస్త్రాలను ఎందుకు చదువుతారు? తీర్థ యాత్రలకు ఎందుకు వెళ్తారు? వారు అక్కడేమైనా

కూర్చుని ఉన్నారా? ఎవ్వరికీ ఏమీ తెలియదు. పతిత పావనుడు ఈశ్వరుడే అయినప్పుడు మరి గంగాస్నానాలు మొదలైనవాటి ద్వారా ఎవరైనా పావనులుగా ఎలా అవ్వగలరు. స్వర్గములోకి ఎవరైనా ఎలా వెళ్ళగలరు, జన్మలైతే ఇక్కడే తీసుకోవాలి. కొత్త ప్రపంచము మరియు పాత ప్రపంచము మధ్యన వ్యత్యాసం అయితే ఉంది కదా. దీనిని సత్యయుగము అని ఏమైనా అంటారా. ఇప్పుడిది కలియుగము కదా. మనుష్యులదైతే పూర్తిగా రాతిబుద్ధిగా ఉంది. ఎక్కడైనా కాస్త సుఖాన్ని చూసినా, అది స్వర్గమని భావిస్తారు. ఇది తండ్రే అర్థం చేయిస్తారు, తండ్రి ఏమీ నిందించరు. తండ్రి శిక్షణ కూడా ఇస్తారు, అందరికీ సద్గతిని కూడా ఇస్తారు. భగవంతుడు తండ్రి, మరి తండ్రి నుండి తప్పకుండా ఏదో ఒకటి లభించాలి. 'బాబా' అన్న పదము కూడా ఎటువంటిదంటే దాని నుండి వారసత్వపు సుగంధము తప్పకుండా వస్తుంది. ఇకపోతే పెదనాన్న, మామయ్య మొదలైనవారు ఎంతమంది ఉన్నా కానీ వారి నుండి వారసత్వపు సుగంధము రాదు. తండ్రి యథార్థమే చెప్తున్నారు అన్నది అంతర్ముఖులుగా అయి ఆలోచించాలి. గురువు వద్ద ఆస్తి ఏమీ ఉండదు. వారు స్వయమే ఇల్లు-వాకిళ్ళను వదిలేస్తారు. మీరు వికారాలను సన్యసించారు. మేము ఇల్లు-వాకిళ్ళను వదిలేసాము అని వారంటారు, మీరేమో - మేము మొత్తం ప్రపంచమంతటిలో వికారాలను సన్యసిస్తాము అని అంటారు. కొత్త ప్రపంచములోకి వెళ్ళడం ఎంత సహజము. మనం మొత్తం పాత సృష్టినంతటినీ, తమోప్రధాన ప్రపంచాన్ని సన్యసిస్తాము. సత్యయుగము కొత్త ప్రపంచము. కొత్త ప్రపంచము తప్పకుండా ఉండేదని కూడా మీకు తెలుసు. అందరూ అంటూ ఉంటారు. కొత్త ప్రపంచాన్నే స్వర్గము అని అంటారు. కానీ వారు కేవలం నామమాత్రంగా అంటారు, ఏమీ అర్థం చేసుకోరు. తండ్రి పిల్లలకు చెప్తారు, కేవలం ఇది ఆలోచించండి - బాబా మనకు తండ్రి కూడా, శిక్షకుడు మరియు సద్గురువు కూడా. వారు అందరినీ తీసుకువెళ్తారు. పదాలు రెండే ఉన్నాయి - మన్మనాభవ, ఇందులో అంతా వచ్చేస్తుంది, కానీ ఇది కూడా మర్చిపోతారు. బుద్ధిలో ఏమేమి గుర్తుంటుందో తెలియదు. లేకపోతే రోజూ వ్రాసి ఇవ్వండి - ఎంత సమయం మేము ఏ అవస్థలో కూర్చున్నాము అని. మీరు తండ్రి, టీచర్, సద్గురువు ఎదురుగా కూర్చున్నారు, మరి వారే గుర్తు రావాలి కదా. విద్యార్థులకు టీచరే గుర్తుకొస్తారు కదా, కానీ ఇక్కడ మాయ ఉంది. పూర్తిగా తల తిప్పేస్తుంది. మొత్తం రాజ్య భాగ్యమంతటినీ తీసుకుంటుంది. మీకు తెలియనే తెలియదు. వచ్చిందేమో వారసత్వాన్ని తీసుకోవడానికి కానీ ఏమీ లభించదు. ఇలాగే అంటారు కదా. స్వర్గములోకైతే వెళ్తారు కానీ అదేమంత పెద్ద విషయము కాదు. ఇక్కడకు వచ్చారు కానీ చదువుకోలేదు, అయినా కానీ స్వర్గములోకైతే వెళ్తారు కదా. ఇక్కడైతే కూర్చున్నారు కదా. స్వర్గములోకి వెళ్ళాలి, అప్పుడిక ఏమైనా ఫర్వాలేదు అని భావిస్తారు. కానీ అదేమీ చదువు కాదు కదా. కొద్దిగా విన్నా కూడా దానికి ఫలం లభిస్తుంది. చదువు ద్వారానైతే గొప్ప స్కాలర్షిప్ లభిస్తుంది. తండ్రి నుండి ఉన్నతోన్నతమైన పదవిని పొందాలంటే పురుషార్థము చేయవలసి ఉంటుంది. చదువు గుర్తున్నట్లయితే 84 జన్మల చక్రము కూడా గుర్తొస్తుంది. ఇక్కడ కూర్చోవడంతోనే అంతా గుర్తు రావాలి. కానీ ఇది కూడా గుర్తు రాదు. ఒకవేళ గుర్తొచ్చినట్లయితే ఎవరికైనా వినిపిస్తారు కూడా. చిత్రాలైతే అందరి వద్ద ఉన్నాయి. శివుని చిత్రము గురించి మీరు ఎవరికైనా వినిపించినట్లయితే వారెప్పుడూ కోపగించుకోరు. వారికి చెప్పండి, మీరు వచ్చినట్లయితే మేము మీకు తెలియజేస్తాము - ఈ శివుడు అనంతమైన తండ్రి కదా. వీరితో మీకు ఉన్న సంబంధం ఏమిటి? ఈ చిత్రాలు ఊరికే అయితే పెట్టలేదు కదా. శివుడి గురించి తప్పకుండా ఈ విధంగా అంటారు - వీరు భగవంతుడు, భగవంతుడైతే తప్పకుండా నిరాకారుడు. వారిని తండ్రి అని అంటారు. వారు శిక్షణను కూడా ఇస్తారు. మీ ఆత్మ శిక్షణను తీసుకుంటుంది. ఆత్మయే అన్నీ చేస్తుంది. టీచర్ గా కూడా ఆత్మయే అవుతుంది. తండ్రి కూడా ఈ రథములోకి వచ్చి చదివిస్తారు, సత్యయుగాన్ని స్థాపన చేస్తారు. అక్కడ కలియుగము యొక్క నామరూపాలే ఉండవు. మనుష్యులు ఎక్కడి నుండి వస్తారు. సేవాధారులైన పిల్లలకు రోజంతా చింతన నడుస్తూ ఉంటుంది. సేవ చేయకపోతే అసలు బుద్ధి నడవడమే లేదు అని భావించడం జరుగుతుంది. వారు తెలివిహీనులుగా కూర్చున్నట్లు అవుతుంది. వారు తండ్రినీ అర్థం చేసుకోలేరు. పతితపావనుడైన తండ్రిని స్మృతి చేయడం ద్వారానే వారసత్వం లభిస్తుంది. స్మృతి చేస్తూ-చేస్తూ మరణించినట్లయితే తండ్రి ఆస్తి అంతా లభిస్తుంది. అనంతమైన తండ్రి యొక్క ఆస్తి - స్వర్గము.

పిల్లల వద్ద బ్యాడ్జి ఉంది, ఇంటికి మిత్ర-సంబంధీకులు మొదలైనవారైతే ఎంతోమంది వస్తారు. ఎవరైనా మరణించినప్పుడు కూడా ఎంతోమంది వస్తారు. వారికి కూడా మీరు చాలా మంచి సేవ చేయవచ్చు. శివబాబా చిత్రము చాలా బాగుంటుంది. పెద్ద చిత్రాన్నే పెట్టండి, దీనికి ఎవరూ ఏమీ అనరు. వీరు బ్రహ్మ అని కూడా అనరు. వీరు గుప్తమైనవారు. మీరు గుప్తముగా కూడా అర్థం చేయించవచ్చు. కేవలం శివుని చిత్రాన్ని పెట్టండి, మిగిలినవన్నీ తీసేయండి. ఈ శివబాబా తండ్రి, శిక్షకుడు, సద్గురువు. వీరు కొత్త ప్రపంచమును స్థాపన చేసేందుకు వస్తారు మరియు సంగమయుగములోనే వస్తారు. ఈ జ్ఞానమైతే బుద్ధిలో ఉంది కదా. శివబాబాను స్మృతి చేయండి, ఇంకెవ్వరినీ స్మృతి చేయకండి అని చెప్పండి. శివబాబా పతిత పావనుడు, వారంటారు - నన్ను స్మృతి చేసినట్లయితే మీరు వచ్చి నన్ను

కలుసుకుంటారు. మీరు గుప్తముగా సేవ చేయవచ్చు. ఈ లక్ష్మీ-నారాయణులు ఈ జ్ఞానం ద్వారానే ఆ విధంగా తయారయ్యారు. శివబాబా నిరాకారుడు, వారెలా వస్తారు అని అడుగుతారు. అరే, మీ ఆత్మ కూడా నిరాకారియే, మరి అదెలా వస్తుంది? అది కూడా పై నుండి పాత్రను అభినయించేందుకు వస్తుంది కదా. ఈ విషయాన్ని తండ్రి వచ్చి అర్థం చేయిస్తారు. వారు ఎద్దుపైన అయితే రాలేరు. అలా వస్తే ఎలా మాట్లాడగలరు? వారు సాధారణ వృద్ధ తనువులోకి వస్తారు. అర్థం చేయించేందుకు కూడా మంచి యుక్తి కావాలి. మీరు భక్తి చేయరా అని ఎవరైనా అడిగితే, మేము అన్నీ చేస్తాము అని చెప్పండి. యుక్తిగా నడుచుకోవాల్సి ఉంటుంది. ఎవరినైనా ఉన్నతంలోకి తీసుకువెళ్ళేందుకు - ఏ యుక్తిని రచించాలి అని ఆలోచించాలి. ఎవరినీ అసంతుష్టులుగా కూడా చేయకూడదు. గృహస్థ వ్యవహారంలో ఉంటూ కేవలం పవిత్రముగా ఉండాలి. మీరు అంటారు - బాబా, సేవ లభించడం లేదు. అరే, సేవ అయితే ఎంతో చేయవచ్చు. గంగ వద్దకు వెళ్ళి కూర్చోండి. వారిని అడగండి - ఈ నీటిలో స్నానం చేయడం వలన ఏమవుతుంది? పావనంగా ఏమైనా అవుతారా? మీరైతే భగవంతుడిని - పతితపావనా రండి, వచ్చి పావనంగా చేయండి అని పిలుస్తారు. మరి పతిత పావనుడు వారా లేక గంగనా? ఇటువంటి నదులైతే ఎన్నో ఉన్నాయి. పతితపావనుడైన తండ్రి అయితే ఒక్కరే. ఈ నీటి నదులైతే ఎప్పటికీ ఉంటాయి. తండ్రి పావనంగా తయారుచేయడానికి రావాల్సి ఉంటుంది. వారు పురుషోత్తమ సంగమయుగములో వస్తారు, వచ్చి పావనంగా తయారుచేస్తారు. అక్కడ ఎవ్వరూ పతితులు ఉండరు. దాని పేరే స్వర్గము, కొత్త ప్రపంచము. ఇప్పుడిది పాత ప్రపంచము. ఈ సంగమయుగము గురించి మీకే తెలుసు, దీనిని ఇంకెవ్వరూ అర్థం చేసుకోలేరు. తండ్రి అయితే అనేక రకాల సేవా యుక్తులను అర్థం చేయిస్తారు. బుద్ధిహీనులుగా కూడా అవ్వకండి. అమరనాథ్ వద్ద కూడా పావురాలు ఉంటాయని అంటారు. పావురాలు సందేశాన్ని అందిస్తాయి. అలాగని పరమాత్మ సందేశాన్ని పై నుండి పావురాలు తీసుకొస్తాయని కాదు. వాటికి సందేశాన్ని తీసుకురావడం కూడా నేర్పిస్తారు. వ్రాసిన ఉత్తరాన్ని వాటి కాళ్ళకు కడితే అవి తీసుకువెళ్తాయి. వాటికి సహజముగా ధాన్యం లభిస్తుంది కావున అవి ఇంకెటువైపూ తిరగవలసిన అవసరం ఉండదు. మీకు కూడా ఇక్కడ ధాన్యం లభిస్తుంది, మీ బుద్ధిలో విశ్వ రాజ్యాధికారము ఉంది, అది ఇక్కడి నుండి లభిస్తుంది. ఇక్కడ ధాన్యం లభిస్తుందని అవి అర్థం చేసుకుంటే, దానికి అలవాటు పడిపోతుంది. మీరు చైతన్యమైనవారు, మీకు అవినాశీ జ్ఞాన రత్నాల ధాన్యం లభిస్తుంది. పిచ్చుకలు సాగరాన్ని మింగేసాయి... అని శాస్త్రాలలో కూడా ఉంది. ఎన్నో కథలు వ్రాసేసారు. మనుష్యులు సత్యము అని అనేస్తారు. మళ్ళీ సాగరము నుండి దేవతలు వెలువడ్డారని, రత్నాలను పళ్ళాల నిండుగా తీసుకొచ్చారని అంటారు. అది కూడా సత్యమే అని అంటారు. సముద్రము నుండి దేవతలు ఎలా వెలువడతారు? సముద్రములో మనుష్యులు కానీ, దేవతలు కానీ ఏమైనా ఉంటారా? ఏమీ అర్థం చేసుకోరు. జన్మ-జన్మలుగా అసత్యాన్నే చదువుతూ-వింటూ ఉంటారు, అందుకే అసత్యమైన మాయ... అని అంటారు. సత్యమైన మరియు అసత్యమైన ప్రపంచానికి ఎంతగా రాత్రికి, పగలుకు ఉన్నంత తేడా ఉంది! అసత్యం చెప్తూ-చెప్తూ నిరుపేదలుగా అయిపోయారు. మీరు ఎంత యుక్తిగా అర్థం చేయిస్తారు, అయినా కానీ కోట్లలో ఏ ఒక్కరి బుద్ధిలోనో కూర్చుంటుంది. ఇది చాలా సహజమైన జ్ఞానం మరియు సహజమైన యోగము. తండ్రి, శిక్షకుడు, సద్గురువును స్మృతి చేయడం ద్వారా వారి విశేషతలు కూడా బుద్ధిలోకి వస్తాయి. మిమ్మల్ని మీరు చెక్ చేసుకోవాలి - మేమందరమూ తండ్రిని స్మృతి చేస్తున్నామా లేక బుద్ధి ఇతర వైపులకు వెళ్తుందా? మీ బుద్ధికి ఇప్పుడు వివేకం లభిస్తుంది. ఎంత మధురాతి-మధురమైన విషయాలను తండ్రి అర్థం చేయిస్తారు. యుక్తులను తెలియజేస్తారు. మీరు ఎవరికైనా కూర్చుని అర్థం చేయిస్తే, వారు మీకు శత్రువులుగా కూడా అవ్వరు. శివబాబాయే మీ తండ్రి, శిక్షకుడు, సద్గురువు, వారిని స్మృతి చేయండి. అర్థం చేయించేందుకు యుక్తిని రచించాలి. బ్రహ్మ చిత్రము గురించి ఎంతగానో అడుగుతుంటారు. శివుని చిత్రాన్ని చూసి ఎప్పుడూ హేళన చేయరు. అరే, వీరైతే ఆత్మల తండ్రి కదా. కావున తండ్రిని స్మృతి చేయండి, వీరి ద్వారా అనేకులకు లాభం కలుగుతుంది. వీరిని స్మృతి చేయడం ద్వారా మీరు పతితుల నుండి పావనులుగా అవుతారు. వీరు అందరికీ తండ్రి. ఒక్క తండ్రి స్మృతి తప్ప ఇంకెవ్వరి స్మృతి రాకూడదు. ఇతర సాంగత్యాలను తెంచి ఒక్కరితో సాంగత్యాన్ని జోడించాలి. ఎవరి కళ్యాణమైనా అయినా చేసేందుకు ఇవి యుక్తులు. తండ్రిని స్మృతి చేయలేకపోతే పావనంగా ఎలా అవ్వగలరు. ఇంట్లో కూడా మీరు ఎంతో సేవ చేయవచ్చు. ఎంతోమంది మిత్ర-సంబంధీకులు మొదలైనవారు మిమ్మల్ని కలుస్తారు, భిన్న-భిన్న యుక్తులను రచించండి. అనేకుల కళ్యాణాన్ని చేయవచ్చు. దుకాణమైతే ఒకటే ఉంది. ఇంకే దుకాణము లేదు, మరి ఇంకెక్కడికి వెళ్తారు? అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. గృహస్థ వ్యవహారములో చాలా యుక్తిగా నడుచుకోవాలి, ఎవ్వరినీ అసంతుష్టపరచకూడదు, పవిత్రముగా కూడా తప్పకుండా అవ్వాలి.

2. ఒక్క తండ్రి నుండి అవినాశీ జ్ఞాన రత్నాల ధాన్యం తీసుకొని తమ బుద్ధి రూపీ జోలెను నిండుగా ఉంచుకోవాలి, బుద్ధిని భ్రమింపజేయకూడదు, సందేశకులుగా అయి అందరికీ తండ్రి యొక్క సందేశాన్ని ఇవ్వాలి.

వరదానము:- అనంతమైన వైరాగ్య వృత్తి ద్వారా సర్వ మోహాల నుండి ముక్తులుగా ఉండే సత్యమైన రాజఋషి భవ

రాజఋషులు అనగా ఒకవైపు రాజ్యము, ఇంకొకవైపు ఋషి అనగా అనంతమైన వైరాగ్యము. ఒకవేళ స్వయంలో కానీ, వ్యక్తులలో కానీ, వస్తువులలో కానీ ఎక్కడైనా మోహం ఉన్నట్లయితే వారు రాజఋషులు కారు. ఎవరికైతే సంకల్పమాత్రంగానైనా ఏ మాత్రం మోహం ఉన్నా, వారి కాలు రెండు నావలలో ఉన్నట్లు, అప్పుడిక వారు ఇక్కడికి చెందినవారిగానూ ఉండరు, అక్కడికి చెందినవారిగానూ ఉండరు. అందుకే రాజఋషులుగా అవ్వండి, అనంతమైన వైరాగులుగా అవ్వండి అనగా ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు - ఈ పాఠాన్ని పక్కా చేసుకోండి.

స్లోగన్:- క్రోధము అగ్ని రూపము, అది స్వయాన్ని కూడా కాలుస్తుంది మరియు ఇతరులను కూడా కాలుస్తుంది.